

# వరంగల్‌తోనే నా అనుబంధం

- పార్టీ మారుతున్నట్లు వస్తున్న వదంతులను నమ్మొద్దు
- నా బాల్యమంతా ఇక్కడే
- ప్రజాశాంతి పార్టీ అభ్యర్థి, సినీ నటుడు బాబు మోహన్

2లో..

వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 242 సోమవారం | 01 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

# కడియం టికెట్‌పై.. పీటముడి

- పునరాలోచనలో అధిష్ఠానం
- మాకు ప్రాధాన్యమేదంటూ మాదిగ జేఏసీ డిమాండ్
- ఖరారు కానున్న నాలుగు ఎంపీ సీట్లు
- దళిత క్రైస్తవులకు ఇవ్వాలి పాస్టర్ల విజ్ఞప్తి..





రాష్ట్రంలో మూడు ఎంపీ స్థానాలు ఎస్సీలకు రిజర్వు కాగా, ఇందులో ఇప్పటికే నాగర్‌కర్నూల్, పెద్దపల్లి నుంచి మాల సామాజిక వర్గానికి చెందిన మల్లు రవి, గడ్డం వంశీని అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. మిగిలిన వరంగల్ స్థానం నుంచి మాదిగ వర్గానికి చెందిన 'కడియం' ఫ్యామిలీ సభ్యులను అభ్యర్థిగా ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ పెద్దలు సిద్ధపడినా, నిజమైన మాదిగలకే ఈ సీటును కేటాయించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. లేకుంటే అసలైన మాదిగ ఓటర్లను కాంగ్రెస్ దూరం చేసుకోవాల్సి వస్తుందన్న భయం పార్టీ వర్గాల్లో నెలకొంది. తప్పనిసరి పరిస్థితిలో కడియంను అభ్యర్థిగా ప్రకటించాల్సి వస్తే నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవికి బదులుగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన మరో వ్యక్తికి టికెట్ కేటాయించాలన్న యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు తెలిసింది. అయితే నాగర్‌కర్నూల్ అభ్యర్థిని మార్చడం ద్వారా పార్టీ ప్రజల్లో సింపతీ కోల్పోతుందని, దీని ప్రభావం రాష్ట్ర వ్యాప్తంగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితిలో కడియంకు టికెట్ కేటాయించి నష్టపోవడం ఎందుకంటూ కాంగ్రెస్ పార్టీలోని ఒక వర్గం సూచిస్తున్నట్లు సమాచారం.

**- వరంగల్ వాయిస్, వరంగల్**

వివరాలు 2లో..



8లో

## కడియం వెళ్లి పోయాకే.. కారులో జోష్

- మాజీ మంత్రి హరీష్ రావు
- కడియం శ్రీహరికి టికెట్ ఇప్పించింది నేనే - ఎర్రబెల్లి

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పెరుమాండ్ల



8లో..



8లో

## కేసీఆర్ కొత్త డ్రామా

- రైతులకు రాయితీని ఎత్తివేసిన ఘనుడు
- నేడు వారిపై మొసలి కన్నీరు
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ